# సహకార సంక్షేమ సమితి
## SAHAKARA SAMKSHEMA SAMITHI (Regd.)
## सहकार धर्म प्रचार, सेवा संस्थ

**'Sahakara Nilayam'**, 8-6-363/87/14P, Manikanta Colony, Old Bowenpally,
Secunderabad - 500 011. TS. e-mail: coop.welfarecouncil@gmail.com Cell: 92485 91934

To,
**శ్రీ కొండూరు రవీందర్ రావు గారికి,**

Date: 08.11.2019

Chairman - Committee on Strengthening of CCS
President - TS Apex Coop. Bank

ఆర్యా!

**విషయం: డిసిసిబిలు రాష్ట్ర సహకార బ్యాంక్‌లో విలీనము – సహకార పరపతి విధానము ఆత్మహత్య సదృశ్యము – ఆ ఆలోచనకు తిరస్కరించాలని సహకార సంక్షేమ సమితి వినతి.**

**డిసిసిబిలు రాష్ట్ర సహకార బ్యాంకులో విలీనము: సహకార పరపతి విధానము ఆత్మహత్య ప్రక్రియ**

సహకార అభివందనములు!

తమరికి 28-10-2019 నాడి యిచ్చిన నివేదికకు అనుబంధముగా ఈ సమాచారమును యిస్తున్నాము.

**భారతదేశములో సహకార పరపతి విధానాని (CCS) కి వస్తున్న ముప్పు / ఉపద్రవము:**

భారతదేశములో సరళీకృత ఆర్థిక విధానాలు ప్రత్యేకించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వేగవంతంగా అమలుచేయడానికి కేంద్ర ప్రభుత్వము కృతనిశ్చయముతో నున్నదని కేంద్ర ఆర్థిక మంత్రివర్యులు శ్రీమతి నిర్మల సీతారామన్‌గారు ఇటీవల ప్రకటించిన విషయము తమరికి తెలుసు. ఏరకంగా అమలుచేస్తారని విలేకరులు ప్రశ్నించగా, ప్రైవేటు రంగములోని "లోకల్ ఏరియా" బ్యాంకులు, మరియు మైక్రోఫైనాన్స్‌ల ద్వార అని సమాధానము చెప్పారు. అనగా ఆ బ్యాంకులు, మైక్రో సంస్థలు రంగప్రవేశము చేయడానికి అనుకూల పరిస్థితులు, విధానాలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వము చర్యలు చేపట్టుతున్నదని గమనించాలి.

ఇప్పటికే రంగములోనున్న సహకార పరపతివిధానాని (CCS) కి, పై ముప్పు నుండి రక్షించుకోవడానికి సహకార ఉద్యమము అప్రమత్తంగా ఉండి ఆ శక్తులు మన వ్యాపార క్షేత్రాలను ఆక్రమించడానికి అనుమతించకుండా మన చర్యలు ఉండాల్సి ఉంది.

28-10-2019, నాటి నివేదనలో పేర్కొన్న విధముగా, ప్రైవేటు బ్యాంకులకు అన్వయింపబడే రెగ్యులేషన్స్‌ను సహకార బ్యాంకులకు అన్వయించడము ద్వార, సహకార పరపతి విధానము బలహీనము అవడమే కాదు రంగమునుండి కనుమరుగు అవుతుంది. ఈ విషయాన్ని, ప్రమాదాన్ని పార్లమెంటు ద్వారా రెగ్యులేటరీ సంస్థలను ప్రభావితము చేయవచ్చు. తక్షణము మనము (CCS) బలహీనపడకుండా, వారికి అవకాశము కల్పించే పరిస్థితులు ఇవ్వకూడదు.

<u>**తెలంగాణలోని జిల్లా బ్యాంకుల ఆర్థిక పరిస్థితి:**</u>

మీడియాలో ప్రచారము జరిగినట్లు, జిల్లా బ్యాంకులు రాష్ట్ర సహకార బ్యాంక్‌లో విలీనము అయితే అప్పుడు రాష్ట్ర సహకార బ్యాంక్ ప్రాథమిక సంఘాలు (PACS) సభ్యత్వములో ఏర్పడుతుంది. DCCB ల ఆస్తి, అప్పులు రాష్ట్ర బ్యాంక్‌లో విలీనమవుతాయి. PACS ల ఆస్తులే నిజమైన ఆర్థిక పరిస్థితిని తెలియచేస్తుంది. ఈ పట్టికలోని అంశాలు పరిశీలించండి.

*Contd...2*

**Economic Status of DCCBs in Telangana after deducting imbalances & NPAs**

| Sl.No. | Name of the DCCB | Loans ourstandings 2017-18 | Imbalances 2018-19 | Actual outstandings (3-4) | NPAs | Remaining outstandings (5-6) |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| 1 | Adilabad | 46533.7 | -4645.73 | 41887.97 | 2226.4 | 39661.57 |
| 2 | Hyderabad | 55308.89 | -126.43 | 55182.46 | 2092.02 | 53090.44 |
| 3 | Karimnagar | 116685.59 | -372.51 | 116313.08 | 619.36 | 11593.72 |
| 4 | Khammam | 123373.2 | -751.94 | 122621.26 | 3744.32 | 118876.94 |
| 5 | Mahabubnagar | 62194.01 | -4668.24 | 57525.77 | 7586.66 | 49939.11 |
| 6 | Medak | 56556.62 | -8949.34 | 47607.28 | 2656.37 | 44950.91 |
| 7 | Nalgonda | 61050 | -4172.31 | 56877.69 | 4649.6 | 52228.09 |
| 8 | Nizamabad | 85218.42 | -3788.7 | 81429.72 | 7993.4 | 73436.32 |
| 9 | Warangal | 50668.98 | -4870.14 | 45798.84 | 1584.7 | 44214.14 |
| | **Total** | **657589.41** | **-32345.34** | **625244.07** | **33152.83** | **592091.24** |

అనగా, పై పట్టిక ద్వారా జిల్లా బ్యాంకులకు రావలసిన అప్పులు రూ. 657589.41 కాదు రూ. 592091.24 అని తేలుతుంది. Imbalances and NPA లు కలిసి జిల్లా బ్యాంకులకు రావలసిన అప్పులలో 10% ఉన్నాయని స్పష్టమవుతుంది.

ఈ వాస్తవిక జిల్లా బ్యాంకుల ఆర్థిక పరిస్థితిని పరిశీలించాల్సి ఉంది. కాబట్టి తెలంగాణలో సహకార పరపతి విధానాన్ని పటిష్టము చేయడానికి జిల్లా బ్యాంకులు రాష్ట్ర సహకార బ్యాంకులో విలీన ప్రక్రియ సరియైనది కాదని రుజువవుతుంది.

**ఈ క్రింది చర్యల ద్వారా CCS ను పటిష్టము చేయవచ్చు:**

1. 7,8 గ్రామాలకు ఒక PACS ఉండునట్లు పునర్వ్యవస్థీకరించడము.
2. IMBP పరిమితిని రూ. 3 లక్షల వరకు పెంచుకోవడము.
3. 2% Thrift ని పునఃప్రవేశపెట్టడము. దీని ద్వారా CCS వ్యవస్థలోకి కనీసంగా రూ. 100 కోట్లు ప్రతి సంవత్సరము జమ అవుతాయి. సభ్యునికి భారముకూడా కాదు. ప్రతి కుటుంబము SHG విధానములో పాలుపంచుకుంటున్నారు.
4. జిల్లా బ్యాంకులకు share capital assistance ను కోరడము.

పై అంశాలను సానుకూలంగా పరిశీలించి, రాష్ట్రంలో సహకార పరపతి విధానాన్ని (CCS) ను పటిష్టపరచి, చిన్న, సన్నకారు రైతులకు, చేతివృత్తిదారులను రక్షించుకోవాలని సహకార సంక్షేమ సమితి విజ్ఞప్తి చేస్తున్నది.

తమరి విధేయుడు

S. Bhoomay

(సంభారపు భూమయ్య)

డైరెక్టర్